

2లో

**కుమ్మర మొల్ల విగ్రహ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 14 గురువారం సంపుటి : 28 సంచిక : 55

# మహిళల ఆర్థిక అభివృద్ధి జగనన్న లక్ష్యం

**- మహిళల అన్నగా చరిత్రలో నిలిచిన జగనన్న**

**- తాటిపర్తి చంద్రశేఖర్**





అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సదుద్దేశంతోనే మహిళలకు అన్నగా ముఖ్యమంత్రి జగన్ అన్న చరిత్రలో నిలిచారని వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యమని యర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. చేయూత నాల్గవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం పట్టణంలోని స్థానిక వైష్ణవి గార్డెన్స్ లో జరిగింది. కార్యక్రమానికి 5 మండలాలకి చెందిన మహిళలు పాల్గొన్నారు. నాలుగో విడతలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన మహిళామ తల్లులకు 22 కోట్ల 55 లక్షల 6250 చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ముందుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి అభిషేకం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాద యాత్ర నాడు జగనన్న రాష్ట్ర ప్రజల పరిస్థితులు గమనించివారి సమస్యలు పరిష్కరించడానికి నవరత్నాలు కార్యక్రమాలు చేపట్టారన్నారు. తన మేనిఫెస్టోలో చెప్పిన విధంగానే ఇచ్చిన చెప్పిన ప్రతి హామీని అమలు చేసి చరిత్రలో నిలిచారన్నారు. చరిత్రలో ఏ నాయకుడైన హామీని ఇస్తే వాటిని అమలు చేసే విధంగా బాధ్యతతో ప్రజల కోసం పనిచేయాలని ఇచ్చిన ప్రతి హామీని నూటికి నూరు శాతం అమలు చేసిన ఏకైక నాయకుడు జగనన్న మాత్రమే అన్నారు. అందుకే ఆయన తాను చెప్పిన మాట 2లో

## మరోసారి మోసం చేసిన ఘనత జగన్ దే



అగ్ని న్యూస్, మార్కాపురం: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ , నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సాధిక్ మార్కాపురం పట్టణంలోని 12 వ వార్డులో " మనకోసం – మన కందుల, భవిష్యత్తుకు గ్యారెంటీ " కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కందుల రామిరెడ్డి మాట్లాడుతూ పూర్తి కానీ వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి విచ్చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ పశ్చిమ ప్రాంత ప్రజలను మరొకసారి 2లో

## రైతు భరోసా కేంద్రం ద్వారా నాణ్యమైన విత్తనాలు

**- ఎమ్మెల్యే కేపీ**



అగ్ని న్యూస్,గిద్దలూరు: రైతు భరోసా కేంద్రం ద్వారా నాణ్యమైన విత్తనాలు అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే కే పి నాగార్జున రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువుల, ఇన్సూరెన్స్ అన్ని కూడా రైతు భరోసా కేంద్రములో ఇవ్వడం జరుగుతుందని,పంట వేయడం దగ్గర నుండి అమ్మకం వరకు పంటలకు సంబంధించి అన్నిరకాల సేవలు ఆర్ బీ కే ద్వారా అందజేయడం జరుగుతుందని రైతులు 2లో

## 16 వ వార్డులో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి శంఖుస్థాపన



అగ్ని న్యూస్,మార్కాపురం: వెన్నెల అపార్ట్మెంట్ వద్ద నుంచి కొప్పరపు శ్రీనివాస్ అపార్ట్మెంట్ వరకు, భగత్ సింగ్ కాలనీకి వెళ్లే రహదారి వరకు డ్రైనేజీ కాలువ నిర్మాణానికి 16 వార్డు కౌన్సిలర్ హర్షిత బాబి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఐదు లక్షల రూపాయలతో వెన్నెల అపార్ట్మెంట్ కు ఇరు వైపుల డ్రైనేజీ కాలువ నిర్మాణం చేపట్టడానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 16 వార్డ్ కౌన్సిలర్ హర్షిత బాబిని, కాంట్రాక్టర్లను స్థానిక నాయకులు పూలమాలతో, శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ డి ఈ సుభాని , కాంట్రాక్టర్స్ మాగి పోలయ్య, నాగార్జున రెడ్డి, నాయకులు కుందూరు హనుమంత రెడ్డి, బుర్రి వెంకటేశ్వర్ల యాదవ్, అలగాని కృష్ణయ్య గౌడ్, కొప్పరపు శ్రీనివాసులు,పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ సీజ్



అగ్ని న్యూస్,త్రిపురాంతకం: అనుమతులు తీసుకోకుండా అక్రమంగా గ్రావెల్, ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ అధికారులు హెచ్చరించారు. మండలంలోని గణపవరం గ్రామంలోని చెరువు నుంచి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న టిప్పర్ లారీని మైనింగ్ అధికారులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. లారీని స్వాధీనం చేసుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు.

అగ్ని ఇప్పుడు మీ చేతిలో :

# కుమ్మర మొల్ల విగ్రహ భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అన్నా

అగ్ని న్యూస్, మార్కాపురం: తొలి తెలుగు మహిళా కవయిత్రి కుమ్మర మొల్ల జయంతిని పురస్కరించుకొని కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో మార్కాపురం లో నిర్మిస్తున్న విగ్రహ భూమి పూజ మహోత్సవ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, గిద్దలూరు శాసనసభ్యులు అన్నా రాంబాబు పాల్గొన్నారు.బుధవారం మార్కాపురం లో తర్లుపాడు రోడ్డులోని హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు సమీపంలో ఏర్పాటు చేసిన కుమ్మర మొల్ల జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే అన్నా పాల్గొన్నారు. ముందుగా ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ అంజమ్మ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ నరసమ్మ, వైకాపా నాయకులు భాస్కర్ రెడ్డి, కరీం బాషా,పలువురు వైసీపీ నాయకులు, కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ సభ్యులు, నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి జగనన్న లక్ష్యం

ఇచ్చిన హామీ అమలు జరిగితేనే తనను ఆదరించాలని ధైర్యంగా ప్రజల వద్దకు వచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న మాత్రమే అన్నారు. నాయకులు వస్తుంటారు పోతుంటారు కానీ నేను చెప్పాను చేశాను మీకు మేలు చేకూర్చుని నన్ను ఆదరించాలని కోరుకుంటున్న నాయకుడు ముఖ్యమంత్రి మాత్రమే అన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో కౌరవ సంగ్రామం నడుస్తుందని పాపం వారు తమకిది చివరి ఛాన్స్ అని ఒకరు ఒక్క ఛాన్స్ అంటూ మరొకరు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మరొక పార్టీ జగనన్న పై యుద్ధం ప్రకటించారని కానీ ఇక్కడ ఉంది శ్రీకృష్ణులు మాత్రమే అన్నారు. జగనన్నకు మహిళామ తల్లుల ఆశీస్సులు ఉన్నంతకాలం ఆయన దరి చేరటం ఏ ఒక్కరికి సాధ్యం కాదన్నారు.రాష్ట్రంలో ఉన్న ప్రతి అక్క చెల్లెమ్మల ఆశీస్సులు జగనన్న వెంట ఉంటాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నిన ఎవరు బర్లో నిలిచిన సింహం సింగిల్గానే వస్తుందన్న రీతిలో జగనన్న ఒక్కడిగానే రానున్న ఎన్నికల్లో బరిలో నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఆయన వెంట కోట్ల మంది ప్రజలు ఉన్నారని వైఎస్ఆర్సిపి అభ్యర్థి తాటిపర్తి తెలిపారు.రాజకీయాలలో పోటీ తత్వం ఉండాలని కానీ అధికార దాహంతో కేవలం ఒక్కడిని ఎదుర్కొనడానికి రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలను కలుపుకొని ఒక్కడిపై యుద్ధం ప్రకటించిన చరిత్ర చంద్రబాబుకు భవిష్యత్తులో దక్కుతుందన్నారు. మరోమారు వారికి శృంగభంగం తప్పదని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రతిపక్ష పార్టీల పని తీరు ఎలా ఉందంటే మన పార్టీ మంచి చేసిన కూడా ఓరువలేని స్థితిలో పచ్చ పార్టీలు ఉన్నాయన్నారు. మనం ఒక బీసీ చెల్లెమ్మకు పట్టా మంజూరు చేస్తే అందులో సైతం రాజకీయాలు వెతకడంతో పాటు ఆమె చావుకు కారణమైన పరిస్థితి ఆ పార్టీలకు దక్కుతుందన్నారు. రాష్ట్రంలోనే కాదు దేశంలో సైతం మహిళలను కించపరిచే పార్టీలు ఏమైనా ఉన్నాయంటే అవివారికి మాత్రమే దక్కుతాయని అన్నారు.ఇటువంటి పార్టీలను భవిష్యత్తులో మనం ఆదరించాలని అంటూ ఆయన ప్రశ్నించారు. నిజంగా అక్క చెల్లెమ్మ లకు న్యాయం జరిగితేనే మరోమారు జగనన్నను ఆశీర్వదించాలని ఆయన కోరారు.నియోజకవర్గంలో తనను ,ఎంపీ అభ్యర్థిగా నిలుస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నను ఆదరించాలని ఆయన కోరారు.మరోమారు వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అధికార పీఠం చేపట్టడం ఖాయమని రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బరిలో నిలిచిన జగనన్న ప్రభుత్వం అక్క చెల్లెమ్మల ఆశీస్సులతో మరోమారు అధికారం చేపడుతుందని ఆయన తెలిపారు.అనంతరం చెక్కులను పంపిణీ చేశారు.ఐదు మండలాల లో 12027మంది లబ్ధిదారులకు చేయూత పథకాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ ,జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, సర్పంచి రామావత్ అరుణాబాయి లతో పాటు స్థానిక నాయకులు వెలుగు అధికారులు ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మరోసారి మోసం చేసిన ఘనత జగన్ దే

మోసగించారని,ముంపు గ్రామాల ప్రజల నోట్లో మట్టి కొట్టారని వెలుగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం అంతా ఎన్నికల స్టంట్ అని సామాన్య ప్రజలే మార్కాపురంలో చర్చించుకుంటున్నారని ప్రాజెక్ట్ ప్రారంభోత్సవంతో మరొకసారి ఈ ప్రాంత ప్రజలను మోసగించారు అని వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంతోనే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి సాధ్యమని అన్నారు. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం ప్రజలుప్రత్యేక జిల్లాకు ఓటు వేస్తారా లేక వైసిపి విధ్వంసం పాలనకు ఓటు వేస్తారో ఆలోచించాలని తెలుగుదేశం కు ఓటు వేస్తే మార్కాపురం ప్రత్యేక జిల్లా వస్తుంది అని వైసీపీకి ఓటు ప్రజలకు విధ్వంసం పాలన బహుమతిగా ఇస్తారని గుర్తు చేశారు.కార్యక్రమం లో పట్టణ తెలుగు మహిళలు, పట్టణ తెలుగుదేశం జనసేన నాయకులు, 12 వ వార్డు తెలుగుదేశం, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రం ద్వారా నాణ్యమైన విత్తనాలు

సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, అర్ధవీడు మండలం ఎంపీపీ వెంకట్రావు, జడ్పిటిసి సభ్యులు చెన్ను విజయ, రంగాపురం గ్రామ సర్పంచ్నాగిరెడ్డి, ఎంపీటీసీ రవి కుమార్, రిటైర్డ్ చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి పలువురు వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వ్యక్తిపై ముగ్గురు యువకులు దాడి

- ఆలస్యం వెలుగులోకి వచ్చిన ఘటన





అగ్ని న్యూస్,గిద్దలూరు:పట్టణంలో ముగ్గురు యువకులు ఓ వ్యక్తిపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గిద్దలూరు పట్టణంలోని ఓ మెడికల్ షాపుకు ఓనర్ అయిన వ్యక్తి తన భార్యతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై వెళ్తూ వారిని ఓవర్టేక్ చేసేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వివాదం నెలకొంది. అప్పటికే ముగ్గురు యువకులు పుల్లుగా మద్యం సేవించి ఉన్నారు. తమ ద్విచక్ర వాహనానికి అడ్డంవస్తావా అంటూ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న భార్యాభర్తలలో భర్తపై దాడికి పాల్పడ్డారు.అతనిని తీవ్రంగా గాయపరిచారు ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంటి పట్టాలను పంపిణీ చేసిన కౌన్సిలర్ నాసరి



అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని 14 వ వార్డుకు చెందిన కౌన్సిలర్ నాసరి సుభాషిణి భర్త నాసరి శ్రీనివాసులు, 13 వ వార్డు కౌన్సిలర్ మానం బాలిరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక అర్బన్ కాలనీ సచివాలయంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేశారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్లను కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్లానింగ్ సెక్రెటరీ అరుణ్ కుమార్ , వెల్ఫేర్ సెక్రెటరీ కోటా నాయక్, డిజిటల్ అసిస్టెంట్ వెంకటేష్, స్థానిక నాయకులు కార్యకర్తలు, వాలంటీర్స్‌పాల్గొన్నారు.

# గుండంచర్ల పరిసరాల్లో పెద్దపులి సంచారం



- పులి దాడిలో 2 ఆవులు మృతి
- భయాందోళన లో రెండు గ్రామాల ప్రజలు, రైతులు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీశాఖ అధికారులు

అగ్ని న్యూస్, పెద్దారవీడు: మండలంలోని గుండంచర్ల గ్రామ పంచాయతీ పరిధిలో కాటంరాజు తాండా అటవీ పరిసర ప్రాంతాలలో గత కొద్ది రోజుల నుంచి పెద్దపులి సంచరిస్తూ పశువులపై దాడి చేసి ఆవు మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. అటవీ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దారవీడు మండలంలోని గుండంచర్ల గ్రామం కాటంరాజు తాండ పరిసర ప్రాంతంలో దీంతో పాటుగా సుంకేసుల గ్రామ పశువు పోషకులు కాటంరాజు తాండ గ్రామ ప్రజలకు సమాచారం తెలియజేశారు. గత కొన్ని రోజులుగా పెద్దపులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరా లు వెలువడినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో సీసీ కెమెరాలు పరిశీలించగా రెండు గ్రామాల పరిధిలో ఉన్నటువంటి పశువుల పై పెద్దపులి దాడి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ దాడిలో ఒక ఆవు మృతి చెందగా మరో ఆవుకు తీవ్రంగా గాయాలు అయినట్లు వారు తెలిపారు. రెండు గ్రామాల ప్రజలు సమాచారం తెలపడంతో సీసీ కెమెరాలు పరిశీలించడం జరిగిందన్నారు. దీంతో సీసీ కెమెరాలు వివరాలు చూసి అటవీశాఖ అధికారులు పెద్ద పులిసంచరిస్తున్న ప్రాంతాలను పరిశీలించి పెద్దపులి కాలు ముద్రలను సేకరించినట్లు సిబ్బంది తెలిపారు. దీంతో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండి పొలాలకు వెళ్లే సమయంలో జాగ్రత్తగా ఉండాలని దీంతో పాటుగా ప్రజలు కూడా అటవీ ప్రాంతాల లోకి వెళ్లకుండా ఉండాలని వారికి తెలియజేశారు. పెద్దపులి సంచరిస్తున్నట్లు రైతులకు గ్రామాల ప్రజలకు తెలిస్తే వెంటనే అటవీ శాఖ సిబ్బందికి తెలియజేయాలని వారు సూచించారు. అటవీ ప్రాంతం మొత్తం గాలించి పెద్దపులి వివరాలను సేకరించినట్లు అటవీ శాఖ సిబ్బంది తెలిపారు. గుండం చర్ల గ్రామం కాటంరాజు తాండ చెందినటువంటి మేఘవత్ శ్రీరాములు నాయక్ ఆవు మృతి చెందింది. దీంతో ఆవు విలువ 50 వేల నుంచి లక్ష రూపాయల వరకు ఉంటుదని శ్రీరాములు లబోదిబో మంటున్నాడు.

## వైసీపీ నాయకుల దౌర్జన్యం పై చర్యలు తీసుకోవాలి - జనసేన పార్టీ డిమాండ్



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండలంలోని పోతలపాడు గ్రామ పంచాయితీ కందల్లపల్లి గ్రామ జనసేన కార్యకర్త అప్పాల బ్రహ్మతేజ కుమార్ నాయుడు ప్రభుత్వ పథకాలు లబ్ది పొందుతున్నాడనే అక్కసుతో అతని భార్యను, కుటుంబాన్ని, కులాన్ని తీవ్రంగా దూషిస్తూ ఆత్మహత్యకు పాల్పడేలా చేసిన వైసీపీ సర్పంచ్ గాయం శ్రీనివాసరెడ్డి అలియాస్ బొర్రారెడ్డి పై పోలీసులు వెంటనే తగిన చర్య తీసుకోవాలని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. అలాగే ఇమ్మడి కాశీనాథ్ ఆదేశాల మేరకు జనసేన కార్యకర్త అప్పాల బ్రహ్మతేజ కుమార్ ను ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్,జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి.సురేష్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు వీరిశెట్టి శ్రీనివాసులు,ఆవుల వెంకట్, పోతలపాడు గ్రామ జనసేన నాయకులు నాగూల్ మీరా, మార్కాపురం జనసేన నాయకులు పరామర్శించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## ప్రత్యేక జిల్లా టి డి పి తోనే సాధ్యం.. కందుల



అగ్ని న్యూస్,కొనకనమిట్ల: వెలిగొండ పూర్తి కావాలన్నా, మార్కాపురం ప్రత్యేక జిల్లా రావాలన్నా టి డి పి తోనే సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొనకనమిట్ల మండలంలోని వెలిగండ్ల,మునగపాడు, కొనకనమిట్ల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో బూత్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో సమావేశ మయ్యారు.వెలుగొండ, ప్రత్యేక జిల్లా టి డి పి తో సాధ్యమని ప్రజలకు వివరించాలని బూత్ కమిటీ సభ్యులను నాయకులను కోరారు.ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మోరబోయిన బాబురావు , మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, రామిరెడ్డి, కొనకనమిట్ల తెలుగుదేశం నాయకులు ,ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### నీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార మార్గం చూపుతా

### ముండ్లపాడు కార్యకర్తలతో సమావేశమైన కేపీ



అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని ముండ్లపాడు గ్రామంలో పంచాయతి ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో మార్కాపురం ఎమ్మెల్యే, గిద్దలూరు సమన్వయకర్త కేపీ నాగార్జున రెడ్డి బుధవారం సమావేశమయ్యారు.ఈ సందర్భంగా కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా రాష్ట్ర ప్రజల బాగోగులు చూస్తున్న మనందరి ప్రజానాయకుడు వై.యస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని, నన్ను మీ బిడ్డగా ఆదరించాలని ప్రజల్ని కోరారు. ముండ్లపాడు గ్రామాన్ని పట్టిపీడిస్తున్న నీటి సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కార మార్గం చూపుతానని ప్రజలకు మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కడప వంశీధర్ రెడ్డి,వైస్ ఎంపీపీ బండారి నోవెల్, వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి, కలువ సుబ్బారావు మొదలైన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైపుణ్యతను గుర్తించేందుకు పోటీలు దోహదం చేస్తాయి

- నెహ్రూ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు నిర్వహణ




అగ్ని న్యూస్,మార్కాపురం: క్రీడాకారులలో నైపుణ్యతను గుర్తించేందుకు పోటీలు ఉపయోగపడతాయని ఇందిరా కళాశాల డైరెక్టర్ వెన్న ఇందిర పేర్కొన్నారు.నెహ్రూ కేంద్రం మార్కాపురం బ్లాక్ ప్రతినిధి శ్రీధర సాయి సుబ్బారావు ఆధ్వర్యంలో కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ సహకారంతో సంయుక్తంగా మార్కాపురంలోని ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలలో భాగంగా వాలీ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లను కళాశాల డైరెక్టర్ వెన్న ఇందిర చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతి యువకులు క్రీడలలో ఉత్సాహంగా పాల్గొని మానసిక శారీరిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని నైపుణ్యతను పెంపొందించు కునేందుకు కృషి చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉషా ఈశ్వరన్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ పుష్పలత, ఈసీఈ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లేష్, రాయల్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యదర్శి బుక్కరాజు రామకృష్ణ, కళాశాల అధ్యాపకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

- బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివీ కృష్ణారావు




అగ్ని న్యూస్,మార్కాపురం: తెలుగుదేశం పార్టీ, జనసేనల పొత్తుతో బిజెపి ముందుకు వెళ్తుందని బి జె పి నియోజకవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సమీపంలో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గం ఇన్చార్జి పివి కృష్ణారావు నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పివి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆదేశానుసారం నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ నడుచుకుంటుందని ఆయన తెలిపారు. అధిష్టానం ఎలా ఆదేశిస్తే అలా నడుచుకోవడమే బిజెపి నాయకుల, కార్యకర్తల లక్ష్యమని అన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఉన్నందున రాష్ట్రంలో కూడా ఎన్డీఏ కూటమి విజయాన్ని సాధిస్తే ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, డబుల్ ఇంజన్ ఉండడం వలన రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది యువతకు కార్మికులకు ప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుతుందని తెలిపారు. కూటమి నేపథ్యంలో పశ్చిమ ప్రకాశం అభివృద్ధి చెందాలంటే మార్కాపురం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీకి కేటాయిస్తే మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు దేవిశెట్టి చంద్రశేఖర్, పొట్టి సుబ్బారావు, మధ్యల లక్ష్మీదేవి, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విధ్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి




అగ్ని న్యూస్,గిద్దలూరు: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పొదలకొండ పల్లెలో 10వ తరగతి చదువుతున్న 25 మంది విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామాగ్రిని యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులను నుంచి ఖర్చు చేసి బుధవారం పంపిణీ చేశారు. 10.వ తరగతి వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ సుబ్బారెడ్డి అధ్యక్షత వహించి విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలకువలు, సూచనలు తెలియజేస్తూ మోటివేషనల్ స్పీచ్ ఇచ్చారు. దాత డాక్టర్ మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ విధ్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలనీ 10 వ తరగతి లో సాధించిన మార్కుల ఆధారంగా కొన్ని కోర్సుల్లో, ఉద్యోగాల్లో వెయిటేజ్ లభిస్తుందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు తమ సబ్జెక్టు వ్రాయటంలో మెలకువలు, సులువుగా మార్కులు ఎలా తెచ్చుకోవాలో విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులు తమకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేసిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య కు కృతజ్ఞతలు తెలిపారు. ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి ఇస్తామని ఉపాధ్యాయులు తెలియజేశారు.



## దర్శి నియోజకవర్గ పరిశీలకులు శాసనాల

అగ్ని న్యూస్,మార్కాపురం: ఈ నెల 17 న చిలకలూరిపేట లో జరిగే టీడీపీ, జనసేన, బిజేపి ఉమ్మడి బహిరంగ సభకు దర్శి నియోజకవర్గ పరిశీలకునిగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం నియామకంఅయ్యారు. చిలకలూరిపేట బహిరంగ సభ విజయవంతం చేసేందుకు నియోజకవర్గ నాయకులతో సమావేశంఏర్పాటు చేసి, కార్యకర్తలను చిలకలూరిపేట కు తరలిస్తామని ఈ సందర్భంగా శాసనాల తెలిపారు.

## 16 వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



అగ్ని న్యూస్,పొదిలి: మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు కందుల విఘ్నేష్ రెడ్డి, కందుల రోహిత్ రెడ్డిల ఆధ్వర్యంలో పొదిలి పట్టణంలోని 16 వ వార్డులో బుధవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తెలుగుదేశం నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ భవిష్యత్తు గ్యారెంటీ బాండ్లను పంపిణీ చేశారు.రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సందర్భంగా రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే మ్యానిఫెస్టోలోని అంశాలైనఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలతో పాటు తల్లికి వందనం పథకం క్రింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఏడాదికి 15,000 రూపాయలను ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు.దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేయడమే గాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం,ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షిత మంచినీటి సరఫరా, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయం యువగళం నిధి కింద ప్రతి నిరుద్యోగికి నెలకు 3000 రూపాయలు బీసీలకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాల వారికి అండగా నిలుస్తామని తెలిపారు.పూర్ టు రిచ్ పథకం ద్వారా పేదలను సంపన్నులుగా మార్చే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనితెలిపారు. ఈ కార్యక్రమలో 16 వ వార్డులో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎపిఐఐసి చైర్మన్ జంకె ను కలిసిన ఆటోనగర్ నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం:నూతనంగా ఏపీఐఐసి చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి ని బుధవారం ఆటోనగర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. దుశ్శాలువాలతో, పూలమాలలతో జంకె ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆటోనగర్ గౌరవ అధ్యక్షులు, మాజీ ఎయంసీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, అధ్యక్షుడు ఎంఆర్కే బాషా,సెక్రటరీ వెన్నా శ్రీనివాస్ రెడ్డి,వలి, పలువురు ఆటోనగర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# చంద్రన్న మహిళలను మోసం చేస్తే...జగనన్న అండగా నిలిచాడు

## - వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి



అగ్ని న్యూస్,పెద్దారవీడు: చంద్రన్న మహిళలను మోసం చేస్తే జగనన్న అండగా నిలిచాడని, మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, అందుకుఅనుగుణంగానే మహిళల పేరిటే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పథకాలకు రూపకల్పన చేశారని యర్రగొండపాలెం వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్సార్ చేయూత నాలుగోవిడత కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మహిళలకు మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చంద్రబాబు మహిళల రుణాలు మాఫీ చేస్తానని, నిరుపేదలకు ఇళ్లు నిర్మిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తానని ఇలా 6 వందలకు పైగా మోస పూరిత హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బాబు ష్యూరిటీ,భవిష్యత్తుకు గ్యారంటీ పేరుతో కొత్త డ్రామా మొదలు పెట్టారని ఎద్దేవా చేశారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. చంద్రబాబుహయాంలో ఏ పథకం పొందాలన్నా టీడీపీ నాయకులు, జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు తప్పేవి కావని విమర్శించారు. ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటున్న జగనన్నకు అక్కచెల్లెమ్మలంతా అండగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం చిత్రపటానికి పాలాభిషేకం వైఎస్సార్ చేయూత నాలుగో విడత కింద నియోజకవర్గంలో 12027 మంది లబ్ధిదారులకు రూ.22 కోట్ల 55 లక్షల 6 వేల 2 వందల 50 రూపాయల మెగా చెక్కును ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి మహిళలకు నియోజకవర్గ ఇన్చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అందజేశారు.అనంతరం సీఎం జగనన్న చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.జెడ్పీటీసీ సభ్యుడు ఏరువా చలమారెడ్డి,స్టేట్ ఇరిగేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో పెద్దారవీడు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి పెండింగ్ ట్యాంకర్ బిల్లును మంజూరు చేయించి, తక్కువ కాలంలో ఎక్కువ అభివృద్ధి చేసిన చంద్రశేఖర్ కి ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు నియోజకవర్గ ముఖ్య నాయకులు, వెలుగు మండల అధికారులు, సిబ్బంది, భారీగా మహిళ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



అగ్ని న్యూస్, కంభం: వేముల తిరుపతి ఆచారి ఆర్ ఆర్ ఆర్ టింబర్ డిపో వారి ఆధ్వర్యంలో అర్ధవీడు మండలంలోనినాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరిక్షా ప్యాడ్ లు, పౌచులు, స్కేళ్లను త్రిబుల్ ఆర్ టింబర్ డిపో ప్రోప్రైటర్ వేముల తిరుపతి ఆచారి అందించారు.ఈ సందర్భంగా తిరుపతి ఆచారి మాట్లాడుతూవిద్యకు నేటి సమాజంలో ఎంతో ప్రాముఖ్యత ప్రాధాన్యత ఉన్నదని అటువంటి విద్య పట్ల ప్రతి ఒక్క విద్యార్థి కృషి పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లితండ్రులకు మంచి పేరును తీసుకురావాలని అన్నారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విట్ట వెంకట నాగరాజు,డి వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్,గోరంట్ల విజయకుమార్, శంకర రావు, నారాయణరెడ్డి సతీష్ కుమార్ నిర్మల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గీతాంజలి మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### - పొదిలిలో కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన నిర్వహించిన మార్కాపురం అసెంబ్లీ అభ్యర్థి అన్నా తనయుడు చైతన్య



అగ్ని న్యూస్, పొదిలి: ఏంతో సంతోషంతో తన బావాలు వ్యక్తపరిచిన గీతాంజలి మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మార్కాపురం నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి,గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా తనయుడు కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. బుధవారం పొదిలిలో గీతాంజలి మరణానికి నివాళి అర్పిస్తూ వైఎస్సార్సీపీ ఏర్పాటు చేసిన కొవ్వొత్తుల ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అమాయకంగా మాట్లాడిన తీరు ఆమె భావ వ్యక్తీకరణకు నిదర్శనమని, అయితే ఆమెను ట్రోల్ చేస్తూ చేసిన పోస్టింగ్లు తనను తీవ్రంగా కలచివేశాయన్నారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా ఉండాలంటే పోస్టింగ్లు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పొదిలి మండల వైసీపీముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్స్ ఆత్మీయ సమావేశం



అగ్ని న్యూస్, గిద్దలూరు:గిద్దలూరు పట్టణంలో బుధవారం ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్స్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మార్చి 13వ తేదీన ల్యాబ్ టెక్నీషియన్స్ డే పురస్కరించుకొని ఈ ఆత్మీయ సమావేశం నిర్వహించినట్లుగా యూనియన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ ఆదినారాయణను సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ల్యాబ్ టెక్నీషియన్ డే ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# అన్నా చైతన్య విస్తృత ప్రచారం



అగ్ని న్యూస్, పొదిలి: నగర పంచాయతీ 18వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో అన్నా కృష్ణ చైతన్యకు ఘన స్వాగతం పలికారు. ప్రకాష్ నగర్, ఇస్లాంపేట లో ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలుస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి తన తండ్రి అన్నా రాంబాబుకు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని తనయుడు కృష్ణ చైతన్య అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పొదిలి వైకాపా నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఎంఈఓ పి.ఆంజనేయులు కోరారు. యర్రగొండపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి.పిచ్చిరావు అధ్యక్షతన బుధవారం పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాట్లాడుతూ పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని ,ట్రిబుల్ ఐటీ వంటి ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయని అన్నారు. ప్రీ ఫైనల్ పరీక్షల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులను అభినందిస్తూ ఎంఈఓ ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.పిచ్చిరావు, ఎంఈఓ2 మల్లూనాయక్, పీయంసీ ఛైర్మెన్ ఎస్ కె. కరిముల్లా ,జీ హెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి,జూనియర్ కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ నారాయణ, వీరభద్రాపురం, కొలుకుల, బోయలపల్లి, మురారిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంత్రూనాయక్ ,బాలునాయక్,హేమ్లానాయక్,సుధారాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# గేమ్ స్టార్ట్ చేసిన చంద్రశేఖర్

- టిడిపి నుంచి వైసీపీలోకి భారీగా వలసలు స్టార్ట్



అగ్ని న్యూస్, పుల్లలచెరువు: ఇక ఆట మొదలేడదామా...? అన్న రేంజ్ లో చంద్రశేఖర్ దూసుకుపోవడంతో టిడిపి నేతలలో గుబులు మొదలైంది. ఇప్పటివరకు ప్రభుత్వ కార్యక్రమాలు, నియోజకవర్గ మండల స్థాయి, నాయకులు కార్యకర్తల పరిచయ కార్యక్రమాలు నిర్వహించిన చంద్రశేఖర్ టిడిపి నుంచి వైసీపీ లోకి వలసలపై కన్నేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ గా తాటిపర్తి చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టి తక్కువ కాలంలో అయినా ఎక్కువ అభివృద్ధి కార్యక్రమాలు చేయడంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో టిడిపి నుంచి భారీ స్థాయిలో వైసిపి లోకి వలసలు ప్రారంభమయ్యాయి. వివరాల్లోకెళ్తే పుల్లలచెరువు మండలం సిద్దేణపాలెం గ్రామంలో 30 వడ్డెర కుటుంబాలు నేడు ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. పుల్లలచెరువు మండలం లో టిడిపి నుంచి వైసీపీలోకి వలసలు మొదలైన ఈ ప్రస్తావనంనియోజకవర్గంలో భారీగా చేరికలు ఉంటాయని పరిశీలకుల అంచనా. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ ఉడుముల శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీపీ లాజర్ ,పార్టీ నాయకులు గడ్డం సుబ్బయ్య , ఆళ్ళ శ్రీకాంత్ రెడ్డిసాంబయ్య , మూడమంచు బాల యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు అండగా ఉంటా : తాటిపర్తి



అగ్ని న్యూస్, పెద్దారవీడు:మండలంలో తంగిరాల పల్లి గ్రామం తలపాటి రమేష్ అనారోగ్య కారణంగా బుధవారం ఉదయం మరణించారు. యర్రగొండపాలెం నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అధైర్య పడదు అండగా నేనుంటాను భవిష్యత్తులో ఎటువంటి అవసరం వచ్చిన అన్ని విధాలుగా ఆదుకుంటారని రమేష్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఏరువ చలమారెడ్డి, మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి,ఎంపీపీ బెజవాడ పెద్ద గురవయ్య , మండల వైస్ కన్వీనర్ తోకల ఆవుల యాదవ్, మండల నాయకులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



## దౌర్జన్యాలు ఆపకపోతే ప్రజలు తిరగబడతారు

### - కందుల నారాయణరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: నియోజకవర్గంలోని తర్లుపాడు మండలంలోని కందల్లపల్లి గ్రామ వాస్తవ్యుడైన అప్పల బ్రహ్మ తేజ కుమార్ పై బుధవారం ఆ గ్రామ వైసిపి నాయకుడైన సర్పంచ్ గాయం వెంకటేశ్వర్ రెడ్డి అలియాస్ బొర్రయ్య దాష్టికాలకు బలై ఆత్మహత్య ప్రయత్నం చేశారు. బ్రహ్మ తేజను గ్రామస్తులు వెంటనే మార్కాపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వారిని పరామర్శించడానికి మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి విచ్చేసి బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అరాచకాలకు అంతే లేదని, విద్యావంతుడైన బ్రహ్మ తేజ బీకాం కంప్యూటర్ చదివాడని తరువాత గ్రామ పొదుపు సంఘాల్లో వి ఏ వో గా పని చేస్తున్నారని గత 11 నెలల నుంచి జీతం రాకుండా వైసిపి నాయకుడైన బొర్రయ్య అడ్డుకుంటున్నాడని ప్రశ్నించినందుకు చివరకు కుటుంబ సభ్యులను మహిళలను సైతం నానా దుర్భాష లాడారని సభ్య సమాజం వినకూడని మాటలు మాట్లాడారని దాంతో బ్రహ్మ తేజ పురుగు మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడని ఇతనికి ఏదైనా జరిగితే వైసీపీ నాయకులదే బాధ్యత అని, తక్షణమే పోలీసులు కేసు నమోదు చేసి నిందితున్ని అరెస్టు చేయాలని లేనిచో ఆందోళన ఉధృతం చేసి బాధితులకి న్యాయం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా సదరు గ్రామస్తులు మాట్లాడుతూ వైసీపీ నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని పోలీసులు సదరు కుటుంబానికి న్యాయం చేయాలని విన్నవించారు. బాధితుల్ని పరామర్శించిన వారిలో నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇంచార్జ్ కందుల రామిరెడ్డి, తర్లపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి లు ఉన్నారు.






Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)